## క్లుప్తంగా

### ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి



**డోర్నకల్:** ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్ కోరారు. మండలంలోని మన్నెగూడెం ప్రభుత్వ పాఠశాలను ఆజాద్ చంద్రశేఖర్ సందర్శించి ఉపాధ్యాయుల బోధన, విద్యార్థుల సామర్థ్యాలను తనిఖీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం విత్తనాల సుధాకర్, ఉపాధ్యాయులు ఇందిరారాణి, హచ్చ, ప్రశాంతి, రామయ్య, విక్టోరియా, నర్సయ్య, విజయకుమారి, మాధవి పాల్గొన్నారు.

### శబరిమలై ఆలయ పూజారిగా విష్ణునారాయణ



**కేసముద్రం:** మండల కేంద్రంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రధాన పూజారి విష్ణునారాయణ పొట్టికి శబరిమలై అయ్యప్ప స్వామి ఆలయంలో పూజారిగా పనిచేసేందుకు కేరళ ట్రావెల్ కోర్ దేవస్వం బోర్డు ఎంపిక చేసినట్లు కేసముద్రం శ్రీధర్మశాస్త్ర ఆలయ కమిటీ సెక్రటరీ పోలెపల్లి యాకుబ్‌రెడ్డి, ట్రెజరర్ బోగోజు నాగేశ్వరాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

### కాచి వడబోసిన నీటిని తాగాలి

**గూడూరు:** వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో పాటు కాచివడబోసిన తాగునీటిని తాగుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని డాక్టర్ యమున అన్నారు. మండలంలోని మారుమూల ఏజెన్సీ శ్రీహనుమాన్‌తండా గ్రామంలో శనివారం అయోధ్యపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ దేవేందర్,మట్టెవాడ పల్లె దవాఖానా డాక్టర్ నరేష్, హెల్త్ అసిస్టెంట్ సర్దార్‌బాబు, ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణ, నరేందర్ రెడ్డి, ఏఎన్ఎం కవిత, రజిత పాల్గొన్నారు.

### వలలో చిక్కిన కొండచిలువ



**దంతాలపల్లి:** మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో సుమారు పది అడుగుల కొండచిలువ వలలో చిక్కింది. శనివారం కురుస్తున్న వర్షానికి గ్రామంలో కొంత మంది గ్రామ పెద్ద చెరువులో చేపలు పడుతున్న క్రమంలో వలలో కొండచిలువ చిక్కింది. బయంతో కొండచిలువను చంపారు.

### వ్యక్తి అదృశ్యం



**మహబూబాబాద్ రూరల్:** వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని మహబూబాబాద్ టౌన్ సీఐ పెండ్యాల దేవేందర్ శనివారం తెలిపారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బేతోలు గ్రామానికి చెందిన తాపీమేస్త్రి ఎస్.కె.జానిమియా జిల్లా కేంద్రంలోని జగన్ కాలనీలోగల తన అత్తగారింటికి వచ్చి ఈ నెల 16వ తేదీన బయటకు వెళ్లాడు. అతడి ఆచూకీ కోసం విచారించినప్పటికీ ఎలాంటి సమాచారం రాకపోవటంతో భార్య నజియా పోలీసుస్టేషన్ ఫిర్యాదు చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

### తులసిమాలలతో అర్చన

**మహబూబాబాద్ రూరల్:** జిల్లా కేంద్రంలోని అతిపురాతన, సుప్రసిద్ధ చరిత్ర కలిగిన శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి వారి దేవాలయంలో శనివారం శ్రీవారికి తులసిమాలలతో అర్చన నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై లక్ష్మీనారాయణ చార్యులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఆదివారం ఉదయం పది గంటలకు శ్రీసుదర్శన యజ్ఞం ప్రారంభం అవుతుందని అర్చకులు తెలిపారు.

### హామీలను నిలబెట్టుకోవాలి

**మరిపెడ రూరల్:** ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుండి వీరన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని అబ్బాయిపాలెం గ్రామంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఉప్పలయ్య, వెంకన్న, లచ్చయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ

**డోర్నకల్:** హైదరాబాద్‌లో ఈనెల 26 నుంచి జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం శనివారం స్థానిక మసీద్ కాంప్లెక్స్ జరిగింది. ప్రచార పోస్టర్‌ను మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రతినిధులు పుల్లారావు, శేఖర్, సత్యనారాయణ, సాయికుమార్, విజయభాస్కర్, ఉపేందర్ పాల్గొన్నారు.

# అంతా బురదమయం



పెద్దవంగర: సీసీ రోడ్డుపై ఇళ్ల మధ్యలో నిలిచిన వరదనీరు



తొర్రూరు రూరల్: బీముడుతండాలో వర్షానికి బురదమయంగా మారిన రోడ్డు



పెద్దవంగర: 5వ వార్డులో..



పెద్దవంగర: రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు



నెల్లికుదురు: తారాసింగ్ బావితండా పరిధిలో..

**తొర్రూరు రూరల్:** మండలంలోని బీముడు తండాకు వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. ప్రధానంగా తొర్రూరు డివిజన్ కేంద్రం నుంచి సుమారు 10కిలో మీటర్ల దూరం ఉన్న బీముడు తండాకు ఇప్పటికి మట్టి రోడ్డే దర్శనమిస్తుంది. గత రెండు, మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రోడ్డు అంతా బురదమయంగా మారడంతోపాటు గుంతలు గుంతలుగా ఉండడంతో నిత్యం వచ్చిపోతున్న వాహనపుదారులు, అనేక పనుల నిమిత్తం వచ్చిపోతున్న గిరిజనులు రోడ్డుపై నడవలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**నెల్లికుదురు:** నెల్లికుదురు మండలం నల్లగుట్ట తండా నుంచి నుంచి ఇనుగుర్తి మండలం చిన్ననాగారం వరకు గుంతలమయమైన రోడ్డుపై నీరు నిలవడంతో చెరువు కుంటలను తలపిస్తోంది. దీంతో ప్రజలు రోడ్డుపై నడవాలంటే ఇబ్బంది పడుతున్నారు.

**పెద్దవంగర:** మండల కేంద్రంలో చినుకుపడితే రోడ్లు నీటి కుంటలను తలపిస్తున్నాయి. వర్షాలకు మట్టి రోడ్లు రొచ్చురొచ్చుగా మారుతున్నాయి. సీసీ రోడ్లను సైతం మట్టికమ్మేసి అధ్వానంగా మారడంతో వర్షపు నీరు నిలిచి బురద మడుగులను తలపిస్తున్నాయి. దీంతో గ్రామీణ ప్రజలు ఆ వీధుల్లో అడుగు తీసి అడుగు పెట్టలేక పోతున్నారు. అడుగు పెట్టాలంటే అవస్థలు పడాల్సిందే. ఈ స్థితికి చేరిన రోడ్లకు మరమ్మతు చేయాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదు. ఫలితంగా రోడ్లపై నడక నరకప్రాయంగా మారిందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడాలి

**మహబూబాబాద్ అర్బన్/గార్ల:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరుగ్యారంటీల హామీలను అమలు చేయడం లేదని దీంతో ప్రభుత్వ వ్యతిరేక విధానలపై ప్రజలు పోరాడాలని ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యాప సీతయ్య నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి నాగేష్ హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో రైతులను ఏడునెలల ఊరించి చివరికి కంటతడి పెట్టించి రూ.లక్ష మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. బూత్, గ్రామ, నియోజకవర్గ, జిల్లాస్థాయిలో బీజేపీని పటిష్టం చేసి 2028 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ జెండా ఎగురవేస్తామన్నారు. అనంతరం ఆదివాసీ నాయకులు ఎంపీ నగేష్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ అజ్మీరా సీతారాం నాయక్, తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, జిల్లా అధ్యక్షుడు రమేష్, నాయకులు నర్సయ్య, వాసం నాగేశ్వర్‌రావు, చంద్రయ్య, భాగ్యమ్మ పాల్గొన్నారు. గార్లలోని జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర రావు అధ్యక్షతన గార్లలోని ఏవీఆర్ ఫంక్షన్ హాలులో జరిగిన సమావేశంలో ఎంపీ నగేష్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో రైతులకు చేసింది శూన్యం అన్నారు.



ఎంపీ నగేష్‌ను సన్మానిస్తున్న ఆదివాసీ నాయకులు

### కూలి రేట్లు పెంచాలి

**మరిపెడ రూరల్:** పెరిగిన ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు పుల్లూరి దేవయ్య అన్నారు. మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో కూలీలతో కలిసి కూలీ రేట్ల కరపత్రాలను ఆయన శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కూలీలు తప్పెట్ల వెంకటయ్య, వీరమ్మ, రాములమ్మ, చెన్నమ్మ, నర్సమ్మ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థిక పరిపుష్టి సాధించాలి



మాట్లాడుతున్న ఏపీఎం నరేంద్రకుమార్

**గార్ల:** బ్యాంకు లింకేజీ, డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళా సంఘాలు ఆర్థిక పరిపుష్టి సాధించాలని ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ దిలీప్‌కుమార్ సూచించారు. శనివారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో జరిగిన స్వయం కృషి మండల సమైక్య 16వ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఏపీఎం నరేంద్రకుమార్ 2023–24 సంవత్సరం ఆడిట్ నివేదికను సమావేశంలో చదివి వినిపించారు. స్వర్ణం స్వాతి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ రవీందర్, ఏపీఎం నరేంద్రకుమార్, సమైక్య కార్యదర్శి పంజ భాగ్యమ్మ, ఉపాధ్యక్షురాలు సౌందర్య, సీసీలు కోటేశ్వరి, డి.లక్‌పతి, ఎస్.ధనలక్ష్మి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలతోనే విద్యకు అంకురార్పణ

**డోర్నకల్:** డోర్నకల్ మండలం పెరుమాళ్ల సంకీస గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు గండు సీత, ధనలక్ష్మి, స్వప్న, ఆయాలు శైలజ, రాంబాయి, ఉపేంద్ర పాల్గొన్నారు.

**విద్యాభివృద్ధికి కృషి చేయాలి**

**కురవి:** విద్యాభివృద్ధికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని రాంచంద్రాపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం ఎండి రహిముద్దీన్, ఉపాధ్యాయుడు ఓదెల శివకుమార్ అన్నారు. శనివారం పాఠశాల విద్యార్థులు, అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. చిన్నారులకు అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రోజా, మంగమ్మ, వినోద్, ఆశ అరుణ పాల్గొన్నారు.

**కురవి:** అంగన్‌వాడీ కేంద్రాలతోనే చిన్నారులకు విద్యకు అంకురార్పణ జరుగుతుందని అంగన్‌వాడీ టీచర్లు కుమారి, దేవమణి అన్నారు. శనివారం మండలంలోని బలపాల శివారు లింగ్యా తండాలోని అంగన్‌వాడీ–1, 2 కేంద్రాల ఆధ్వర్యంలో అమ్మ మాట– అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.



డోర్నకల్: పెరుమాళ్ల సంకీస అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్లు

**గూడూరు:** బడీడుకు వచ్చిన పిల్లల విద్యాభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని సూపర్‌వైజర్ అనిత, టీచర్ భారతి అన్నారు. మండలంలోని జగన్నాయకులగూడెం అంగన్‌వాడీ కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శనివారం అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

**గార్ల:** గార్లలోని పుట్టకోట, దంపకం బజారు అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సంపూర్ణ, హెచ్ఎం వీరన్న, టీచర్లు సరిత, సరస్వతి, కృష్ణకుమారి, శ్రీలక్ష్మి, ఆయా కళావతి పాల్గొన్నారు.

## 15 బస్తాల నల్లబెల్లం పట్టివేత



పట్టుకున్న నల్లబెల్లం చూపుతున్న ఎస్సై

**కురవి:** అక్రమంగా తరలించి తండాల్లో విక్రయిస్తున్న 15 బస్తాలు(7.50 క్వింటాళ్ల) నల్లబెల్లం, ఒక క్వింటా పటికను పట్టుకున్నట్లు సీరోలు ఎస్సై విజయ్‌రాం కుమార్ శనివారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్‌కు చెందిన రాజేందర్, ఆలకుంట్ల రవి అనే వ్యక్తులు టాటా సఫారీ వాహనంలో కాంపల్లి శివారు బీల్యా నాయక్ తండా జీపీ పరిధిలోని పలుకుబోడు తండాలో శుక్రవారం రాత్రి వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 15 బస్తాల నల్లబెల్లం, ఒక క్వింటా పటిక ఉండగా వాటిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బెల్లం విక్రయిస్తున్న రాజేందర్, రవిలను అరెస్టు చేసి వాహనాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. మరో ఇద్దరు వ్యక్తులు రవి, భద్రులకు కేసులో సంబంధం ఉండగా వారిని విచారణ చేస్తామని పేర్కొన్నారు.

### బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

**మహబూబాబాద్ రూరల్:** మండలంలోని వేమునూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు శనివారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్ఎం చీకటి ఉపేందర్, ఉపాధ్యాయులు బానోత్ భాగ్య, రాచకొండ ఉపేందర్, కోడెం శ్రీనివాస్, అశోక్, వీరన్న, మంజుల, శ్రీలత, రమేష్ కుమార్, స్వామినాథబాబు, వెంకటేశ్వర్లు, భోజన్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**మహబూబాబాద్ రూరల్:** పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రులు ప్రధాన భాగస్వాములై ప్రధాన భూమిక పోషించాలని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంకా బద్రీనారాయణ అన్నారు. మహబూబాబాద్ మండలంలోని మాధవాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో బద్రినారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ 'ఇంటింటా చదువుల పంట' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని వినియోగించుకోవాలన్నారు. ఈ సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ తోడుసు వీరలక్ష్మి, స్నేహలత, నాగయ్య, రమాదేవి, సౌభాగ్య, సుజాత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: మాట్లాడుతున్న హెచ్ఎం బద్రీనారాయణ

**ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం**

**మహబూబాబాద్ అర్బన్:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం సిరినాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయులు కేదాసు వాసేదేవ్, శ్రీరాంసాగర్, షరిరామ్, భరత్‌వ్యాస్, రామ్మోహన్, మాధవి, ప్రతిభ, లత, శోభ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. మానుకోట మున్సిపల్ పరిధిలోని గాంధీపురం ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి మొదట పాఠశాల ఆవరణంలో పేరెంట్స్‌తో హెచ్ంఎ హల్యానాయక్ మొక్కలను నాటించారు.

**నెల్లికుదురు:** విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని వావిలాల హెచ్ఎం ఎం.కర్ణాకర్ అన్నారు. మండలంలోని వివిధ గ్రామల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం పేరెంట్స్ సమావేశం నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి తమ పిల్లల విద్యాభివృద్ధి, పాఠశాల అభివృద్ధిపై ఉపాధ్యాయులతో చర్చించాలన్నారు.

## కేజీబీవీలో సమస్యలు పరిష్కరిస్తాం



స్టడీ అవర్స్‌ను పరిశీలిస్తున్న జీసీడీఓ

**గూడూరు:** కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జీసీడీఓ విజయకుమారి అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలోని కేజీబీవీని శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేసి, విద్యార్థులతో కల్సి బస చేసిన విషయం తెలిసిందే. శనివారం ఉదయం 5.30 గంటలకు నిద్ర లేచిన జీసీడీఓ 7గంటల నుంచి 8 గంటలకు వరకు విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. అదే విధంగా పాఠశాలలో పనిచేసే సీఆర్‌టీలు నైట్ డ్యూటీకి ఆలస్యంగా వస్తున్నారని, సమయానికి రావాలన్నారు. చాలా వరకు ఫ్యాన్‌లు, లైట్‌లు పనిచేయడం లేదని, ఇంటర్ విద్యార్థుల బ్లాక్‌లో వాష్ రూంలు లేకపోవడంతో వారు రాత్రి వేళ ఇబ్బందులు పడుతున్నట్లు గుర్తించానన్నారు. కేజీబీవీలో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు.

## రెండు రోజులుగా ఎడతెరిపి లేని వాన



అలుగు పోస్తున్న బయ్యారం పెద్దచెరువు..



డోర్నకల్: చిలుకోడు సమీపంలో పొలాల్లో నిలిచిన వరదనీరు

నియోజకవర్గాల్లోని పలు గ్రామాల పరిధిలో రెండురోజులుగా కురుస్తున్న జోరువానతో వాగులు, చెరువులు జలకళను సంతరించుకున్నాయి. బయ్యారం పెద్దచెరువు, తులారాంప్రాజెక్టుల్లో నిండా నీరు చేరడంతో అలుగు పోస్తున్నాయి. వర్షాలు ఆశాజనకంగా కురుస్తుండటంతో వరిసాగు చేసే రైతులు నాట్లు మొదలుపెట్టారు. డోర్నకల్ సమీపంలోని మున్నేరువాగు నిండుగా ప్రవహిస్తోంది. కొత్తగూడలో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.

– బయ్యారం/డోర్నకల్/కొత్తగూడ



కొత్తగూడ: ముస్మి వాగు దాటుతున్న కూలీలు

## సంక్షిప్త సమాచారం

**పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా రామచందర్**



**తొర్రూరు రూరల్:** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మానుకోట జిల్లా అధ్యక్షుడిగా మండలంలోని మాటేడు గ్రామానికి చెందిన మహంకాళి రామచందర్‌ను నియమిస్తున్నట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎలిగండ్ల వెంకటేష్ శనివారం తెలిపారు.

**పర్యావరణాన్ని రక్షించాలి**

**కురవి:** ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని విద్యుత్ శాఖ డీఈఈ విజయ్ అన్నారు. శనివారం మండలంలోని మొగిలిచర్ల గ్రామంలోని 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో వనమహోత్సవం సందర్భంగా ఆయన మొక్కలు నాటారు. వేణుగోపాల్‌రెడ్డి, ఏడీఈ రమేష్‌బాబు, ఎస్ఏఓ సంతోష్ పాల్గొన్నారు.

**సన్మానం**

**నెహ్రూసెంటర్:** యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగిన ఎమ్మార్పీఎస్ 30 సంవత్సరాల రజతోత్సవాల సందర్భంగా సంఘం జాతీయ కార్యదర్శి కొండ్ర ఎల్లయ్యను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, మాదిగ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ పాల్గొన్నారు.

**వర్షానికి కూలిన ప్రహరీ**

**గూడూరు:** మండలంలోని మట్టెవాడ గ్రామానికి చెందిన సోలం లక్ష్మి ఇంటి గోడ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి శనివారం నేల కూలింది.

**విద్యా సామగ్రి పంపిణీ**

**తొర్రూరు రూరల్:** మండలంలోని వాల్య తండ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు లయన్స్ క్లబ్ ప్రతినిధులు తమ్మెర లక్ష్మీనరసింహరావు, చింతల మానస జన్మదినాన్ని పురస్కరించుకొని విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ప్రియాంక, సురేష్, వెంకన్న పాల్గొన్నారు.

**ఆర్థికసాయం**

**గార్ల:** మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన ఉప్పరవెల్లి వెంకటేష్ ఇళ్లు గత 3రోజులుగా కురుస్తున్న వర్షానికి కూలిపోవడంతో ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ నగదు ఆర్థికసాయం అందజేశారు. అదే విధంగా తహసీల్దార్ రవీందర్ 25 కేజీల బియ్యం అందజేశారు.

**పూడికతీత పనులు ప్రారంభం**

**గార్ల:** మండలంలోని చెరువులు కుంటల కింద పంట కాల్వల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య సీడీపీ నిధులతో చేపట్టిన పూడికతీత పనులను పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ శనివారం ప్రారంభించారు. వెంకటేశ్వర్లు, రైతులు గురువయ్య, తదితరులు పాల్గొన్నారు.

**వీరన్న సన్నిధిలో అన్న సంతర్పణ**

**కురవి:** బెంగళూరుకు చెందిన శ్రీ కాళీ వారాహి శక్తి పీఠం శిష్య బృందం ఆధ్వర్యంలో శనివారం కురవిలోని భద్రకాళీ సమేత శ్రీవీరభద్రస్వామి ఆలయంలో భక్తులకు మహా అన్న సంతర్పణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**గుడుంబా స్థావరాలపై దాడులు**

**మహబూబాబాద్ రూరల్:** మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల బయ్యారం మండలంలోని చుంచుబంధం తండా, కోయగూడెం గ్రామాలలో గుడుంబా స్థావరాలపై శనివారం పోలీసులు దాడులు నిర్వహించారు. గుడుంబా రవాణా చేస్తున్న ధరావత్ రామ్కి, ధరావత్ బాబురావుపై కేసు నమోదు చేసి, 18 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, 2 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశామని ఎక్సైజ్ సీఐ జి.చిరంజీవి శనివారం తెలిపారు.

**గ్రామాల్లో పెరుగుతున్న బ్యాటరీ చోరీలు**

**గూడూరు:** గూడూరు, అయోధ్యపురం, పొనుగోడు, రాములుతండా, చిర్రకుంటతండా గ్రామాల్లో ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ పట్టీలు, బ్యాటరీలు దొంగిలించుకుపోతున్నట్లు ట్రాక్టర్ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రంలో శనివారం ట్రాక్టర్ యజమానులు గడ్డల శ్రీనివాస్, యాకూపాష, ఎలమందల సారంగం, వల్లెపు శ్రీనివాస్, మేడి మల్లేష్ విలేకరులతో మాట్లాడారు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చోరీలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

**అధ్యక్ష పదవికి నామినేషన్**

**కురవి:** మండల కేంద్రానికి చెందిన యువకుడు, ప్రముఖ దంతవైద్యుడు దడిగల శరత్ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్ష పదవికి శనివారం ఆన్‌లైన్‌లో నామినేషన్ వేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఉద్యమాలకు దిక్సూచి చంద్రశేఖర్



**నెహ్రూసెంటర్:** ప్రజా ఉద్యమాలకు దిక్సూచి రాయల చంద్రశేఖర్ అని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా చిన్నచంద్రన్న మాట్లాడుతూ.. చంద్రశేఖర్ మృతి ప్రజాఉద్యమాలకు తీరనిలోటని తెలిపారు. నేటి నుంచి ఈనెల 25వ తేదీ వరకు గ్రామ గ్రామాన ఆయన సంతాప కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈనెల 28న ఖమ్మంలో జరుగు రాష్ట్ర స్థాయి సంతాప సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, ముంజంపల్లి వీరన్న, బిల్లకంటి సూర్యం పాల్గొన్నారు.